


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 16 జూన్ 2025

పేజీలు - 08


## మైలవరం కాలువపై ఉన్న ఆక్రమణలు

# తొలగేనా...?

- సొంత స్థలాల్లో మాదిరిగా అగ్రిమెంటు రూపంలో క్రయ విక్రయాలు
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మైలవరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు
- పర్మినెంట్ నిర్మాణ పనులు చేసుకుని యదేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్న వైనం
- వ్యర్థ పదార్థాలకు నిలయంగా మారుతున్న మైలవరం దక్షిణ కాలువ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల ఆర్టిపిపి సమీపంలో ఉన్న మైలవరం దక్షణ కాలువ వెంబడి ఆక్రమణలు జోరుగా జరిగాయి. వాటిని తొలగించే పనిని ప్రభుత్వ యంత్రాంగం చేయలేదు. దీంతో ఆక్రమణ దారులు వారి సొంత స్థలాలు మాదిరిగా ఆక్రమించిన చోట పర్మినెంట్ నిర్మాణ పనులు ఏర్పాటు చేసుకున్నారు. వాటి స్థానంలో వివిధ రకాల చికెన్‌అంగళ్లు, హొటల్స్, టీ హొటల్లో బార్బర్ షాపులు, కూల్ డ్రింక్ షాపులు, బజ్జీలు అంగళ్లు ఇలా తదితర కూరగాయ అంగళ్లు ఏర్పాటు ..మిగతా 2పేజీలో

## వివాహిత అనుమానస్పద మృతి



7లో



# ఆ వర్సిటీ కోర్సుకు.. గుర్తింపేది?

- వర్సిటీకి ఇంకా దక్కని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి
- సర్టిఫికెట్లు లేకుండా బయటికి వెళ్లి ఏం చేయాలని నిలదీస్తున్న విద్యార్థుల
- మంత్రి నారా లోకేశ్ జోక్యం చేసుకోవాలని విద్యార్థుల విజ్ఞప్తి

ఆగమ్యగోచరంగా ఆర్కిటెక్చర్ విద్యార్థులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి వైఎస్సార్ కడప ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే మూడు బ్యాచ్‌లు అడ్మిషన్లు స్వీకరించినట్లు తెలుస్తోంది. మొదటి బ్యాచ్ మరో నెలరోజుల్లో కోర్సు పూర్తి చేసుకోబోతున్నా గుర్తింపు ధ్రువపత్రాలు దక్కే పరిస్థితి లేకపోవడం ఆందోళన కల్గిస్తోంది. దీనిపై వర్సిటీ నుంచి సరైన సమాధానం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2పేజీలో..

### మంత్రి నారాలోకేష్ దృష్టికి..



ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీకి కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకపోవడాన్ని విద్యార్థులు రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. కోర్సు పూర్తి చేసినా తమకు గుర్తింపు పత్రాలు దక్కే అవకాశం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ అధికారుల నుంచి కూడా సరైన సమాధానం లేదని విద్యార్థులు చెబుతున్నారు.



# రాజోలి ముంపు రావణకాష్టం

## ఏళ్లు తరబడిన అందని పరిహారం

## అందని ద్రాక్షలా రిజర్వాయర్ నిర్మాణం

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రాజోలి ముంపు పరిహార వ్యవహారం రావణకాష్టంల మారింది రైతులకు నష్టపరిహారం అందని ద్రాక్ష అయింది ఏళ్ళు గడుస్తున్న రైతుల ఆక్రందన ప్రభుత్వాలకు పట్టడం లేదుసాగునీటి కష్టాల నుంచి గట్టెక్కుదాం అనుకున్న కెసి రైతుల కళ సాకారం కావడం లేదు జిల్లా సరిహద్దులోని రాజోలి వద్ద రిజర్వాయర్ నిర్మాణం పై రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి కుందూనది వరద జలాలు వృధాగా దిగువకు వెళ్ళిపోతున్నాయి వృధాగా పోతున్నఆ నీటిని నిల్వ ఉంచుకుంటే కెసి ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది శ్రీశైలం రిజర్వాయర్లో నీటి లభ్యత లేనప్పుడు రాజోలి రిజర్వాయర్ నిర్మాణం జరిగితే సాగునీటి కష్టాలు ఉండవని కెసి రైతుల ఆకాంక్ష అయినప్పటికీ ఆచరణలో సాధ్యం కావడం లేదు రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ లో భూములు కోల్పోతున్న రైతుల పరిస్థితి దారుణంగా ఉంది గత మూడేళ్లకు పైబడిభూసేకరణ జరిగిన ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వడంలో జాప్యం జరుగుతూనే వస్తోంది ఆ రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు బ్యాంకు రుణాలు పొలాల విక్రయాలు నిలిచిపోయాయి గత ప్రభుత్వంలో రాజోలి రిజర్వాయర్ 2.95 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం అందుకు అనుగుణంగా రూ1357 కోట్ల నిధులు మంజూరు చేసింది ఆ నిధులతోనే రిజర్వాయర్ నిర్మాణంముంపుకు గురవుతున్న గ్రామాలను గుర్తించి అందుకు అవసరమయ్యే రైతుల భూములు గుర్తించి నష్టపరిహారాన్ని నిర్ణయించారు పెద్దమడియం మండలంలోని నెమలిదిన్నె, బలపనూరు, ఉప్పులూరు,గరశలూరు, చిన్నమడియం గ్రామాలలో భూ సేకరణ అధికారులు సమావేశాలు నిర్వహించి ఎకరభూమి రూ12.50 లక్షలకు కొనుగోలు చేస్తామని నిర్ణయించారు ..మిగతా 2పేజీలో..

# ఆ వర్సిటీ కోర్సుకు గుర్తింపేది?

(మొదటీ పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో ఉన్న ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం ఏపీలోనూ ఉండాలనే ఉద్దేశంతో 2020లో కడప కేంద్రంగా గత వైసీపీ ప్రభుత్వం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ ఏర్పాటుచేసింది. సొంత భవనాలు, మౌళిక వసతులు లేకున్నా, ఏకంగా ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి తీసుకోకుండానే నాటా ప్రవేశ పరీక్ష ద్వారా ఉత్తీర్ణులైన వారిని కోర్సుకు ఎంపిక చేసింది. 2020లో అడ్మిషన్లు ప్రారంభించి 2021, 2022 ల్లోనూ విద్యార్థులను చేర్చుకున్నారు. మొదటి బ్యాచ్ విద్యార్థుల ఐదేళ్ల కోర్సు ఈ నెలాఖరుతో ముగియనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 16 నుంచి ఫైనల్ ఇయర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఐతే ఇంతవరకూ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకపోవడం వల్ల పరీక్షలురాసి ప్రయోజం ఏంటని విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. సర్టిఫికెట్లు లేకుండా బయటికి వెళ్లి ఏం చేయాలని ఆక్రోశిస్తున్నారు. ఇదిలా ఉంటే ఏటా నాలుగేళ్ల ఫైన్ ఆర్ట్స్ కోర్సు ప్రవేశాలకు నిర్వహించే యాడ్ సెట్ నోటిఫికేషన్ ఈ సంవత్సరం ఇప్పటివరకూ విడుదల కాలేదు. యానిమేషన్, పెయింటింగ్, ఫోటోగ్రఫీ, అప్లయిడ్ ఆర్ట్, శిల్పం, ఇంటీరియల్ డిజైన్ కోర్సులకు సంబంధించి 240 సీట్లు ఏటా భర్తీ చేయాల్సి ఉంది. కానీ వర్సిటీకి సొంత భవనాలు, సరైన హాస్టల్ వసతి, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఈ వర్సిటీపట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ అర్హత ఆధారంగానే ప్రవేశ పరీక్ష లేకుండా చేర్చుకుంటున్నా మొత్తం సీట్లు భర్తీ కావడం లేదు. ఏటా ఏప్రిల్-మే మధ్యలో యాడ్ సెట్ ప్రవేశాలు నిర్వహించాల్సి ఉండగా ఈ ఏడాది జూన్ నెల రెండో వారం దాటినా నోటిఫికేషన్ ఇవ్వలేదని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాగా గత ప్రభుత్వంలోని కొంత మంది పెద్దనేతలు బంధువులను కడప ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీలో కీలక స్థానాల్లో నియమించడంతో అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థి సంఘాలు ఈ అక్రమాలపై ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్యపై కూటమి ప్రభుత్వమైనా దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

# మైలవరం కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగేనా...?

**(మొదటి పేజీ తరువాయి)**

చేసుకున్నారు. గండికోట రిజ ర్వాయర్ నుంచి మైలవరం దక్షిణ మధ్య కాలువను రైతుల పంట పొలాల సౌకర్యార్థం కోసం నిర్మించారు. నీరు ఈ కాలువ నుంచి రైతుల పంట పొలాలకు ఎంతో ఉపయోగపడుతుంది. కాలక్రమమైన ఆర్టీపిపి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో కాలువ ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాన్ని అక్కడ స్థానికులు ఆక్రమించుకున్నారు. మొదట్లో చిన్న పూరి గుడిసెలు వేసుకొని వ్యాపారాలు ప్రారంభించారు. తర్వాత కాలక్రమమైన డిమాండ్ పెరగడంతో ఈ స్థలాలను సొంత స్థలాలుగా మా ర్చుకొని వాటిని క్రయవిక్రయాలు చేపట్టారు. లక్షల రూపాయలకు ఇక్కడి స్థలాలను మైలవరం కాలువ ఇరువైపులా అమ్మకాలు జరిగాయి. తమ సొంత స్థలాలు మాదిరిగా అగ్రిమెంటు రూపంలో అమ్మకాలు జరిగాయి. లక్షల్లో పలుకుతున్న మైలవరం కాలువ ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలను కాపాడవలసిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కాల క్రమమైన కాలువ కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది.

**సొంత స్థలాలు మాదిరిగా పర్మినెంట్ నిర్మాణ పనులు..**

మైలవరం దక్షణ కాలువ ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని వాటి స్థానంలో వ్యాపారం కోసం కొందరు పర్మినెంట్ నిర్మాణ పనులు కూడా చేపట్టారు. అక్కడ పెట్టుకున్న అంగళ్లు ద్వారా లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. అయితే మైలవరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికా రులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ ఉన్నారు. ఇదేమిటి అని అడిగే అధికారి కరువయ్యారు. గతంలో ఆక్రమణ దారులందరికీ ఖాళీ చేయాలని నోటీసులు కూడా గతంలో జారీ చేశారు. అయితే అప్పటి ప్రజా ప్రతినిధులు అక్రమ దారులకు అండగా నిలిచారు. ప్రభుత్వాలు మారిన ఇక్కడ ఆక్రమణలు మాత్రం తొలగలేదు. భవిష్యత్తులో కాలువ కూడా కను మరుగయ్యే ప్రమాదం రైతులకు మాత్రం మీరు కూడా అందుతుందా లేదా అనే సందేహం కూడా ఉంది. ఎందుకంటే ఇక్కడ వ్యాపారస్తులు వ్యాపారా లు చేసుకుంటూ వాటి ద్వారా వస్తున్న వ్యర్థ పదార్థాలు అన్నిటిని కాలువలో పడేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ మైలవ రం దక్షిణ కాలువ వెంబడి ఉన్న ఆక్రమణల నన్నిటిని తొలగించాలని పలు వురు కోరుతున్నారు.


# రాజోలి ముంపు... రావణకాష్టం

**(మొదటి పేజీ తరువాయి)**



అందుకు అనుగుణంగా సర్వే నెంబర్లు వారిగా రైతులను గుర్తించి వారి భూములు కొనుగోలు చేస్తామని అన్ని ప్రతిపాదనలు పూర్తయ్యాయి నష్టపరిహారం ఇవ్వలేదు పట్టా భూములు 7600 ఎకరాలు ప్రభుత్వ భూములు 2000 వేల ఎకరాలు అవసరం అవుతాయని గుర్తించారు టెండర్ల ప్రక్రియ పూర్తయిన రాజోలి రిజర్వాయర్ నిర్మాణంలో అతి గతి కనిపించడం లేదు ఇందులో భూములు కోల్పోతున్న రైతుల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉంది వారి ఆస్తులు భూములను విక్రయించేందుకు వీలు లేకుండా తయారైంది బ్యాంకులలో రుణాలు కూడా పొందలేక పోతున్నారు రైతుల పిల్లల వివాహాలు ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోంది గతంలో భూముల నష్టపరిహారానికి నిర్ణయించిన ధర కంటే ప్రస్తుత బహిరంగ మార్కెట్ ప్రకారం రెట్టింపుధర చెల్లించాలని ముంపు రైతులు డిమాండ్ చేస్తున్నారు రాజోలు రిజర్వాయర్ నిర్మించాలని జిల్లాలోని మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు,కమలాపురం కడప ప్రస్తుత ఎమ్మెల్యేలు ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడం మొదట్లోనే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు రిజర్వాయర్ ఆవశ్యకతను తెలియజేశారు ఇంతవరకు రాజోలి రిజర్వాయర్ నిర్మాణంపై స్పష్టమైన ఆదేశాలు ప్రకటన వెలువడడం లేదని కెసిరైతులు వాపోతున్నారు ఈ రాజోలి రిజర్వాయర్ నిర్మాణంతో సాగునీరు తాగునీటికి కడప జిల్లా రైతాంగానికి ఇబ్బందులు తిరుతాయి అనే దృక్పథంతో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కెసి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

**కెసి రైతుల ఆకాంక్ష నెరవేరాలి**
**ముంపు రైతుల పరిహారం చెల్లించాలి**




ఈ ప్రాంతంలోని కెసి రైతుల సాగునీటి కష్టాలు తీరాలంటే రాజోలి రిజర్వాయర్ నిర్మాణం తోని ఆ ఇబ్బందులు తొలగిపోతాయి ముందుగా ముంపు గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలి గతంలో అధికారులు నిర్ణయించిన ఎకర ధర 12.50 లక్షల పరిహారంసరిపోదు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరప్రకారంరెట్టింపునష్టపరిహారాన్ని వీలైనంత తొందరగా రైతులకు చెల్లించాలి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన రైతులభూములు విక్రయాలు బ్యాంకు రుణాలు పొందకుండా నిలిచిపోయాయి రైతుల పరిస్థితిని గమనించి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వీలైనంత తొందరగా నష్టపరిహారం ఇప్పించడంలోచర్యలు తీసుకోవాలి రాజోలి రిజర్వాయర్ నిర్మాణం జరిగేలా చర్యలకు ఉపక్రమించాలి ఇంకా జాప్యం జరగకుండా భూ సేకరణ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి.

ఉమ్మడి సహదేవరెడ్డి
– భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు


# వివాహవేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు పాశం లక్ష్మీనరసయ్య


**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వివాహ వేడుకల్లో పాల్గొన్న నియోజ కవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీనరసయ్య, తెలు గు యువత జిల్లా ఉపాధ్య క్షులు తోట శేషయ్య, ఆదివారం మండల పరిధిలోని కానగగూడూరు గ్రామంలో మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన మైదుకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు తోట శేషయ్య రాయల్, టిడిపి నాయకులు మాబు వల్లి తదితరులు పాల్గొని పెళ్లి కుమారుని ఆశీర్వదించారు.



# ఎన్టీఆర్ యూనివర్సిటీ ఈసి మెంబర్ గా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి నియామకం ఆనందకరం

## ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ యూనివర్సిటీ ఈసి మెంబర్ గా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి నియామకం ఆనందకరమని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులుగా నియమితులైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా సత్యకుమార్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా వరుణ్ కుమార్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. డాక్టర్ స్థాయి పెరిగినందుకు చాలా సంతోషమన్నారు. విలువైన సూచనలు సలహాలు ఇచ్చి వైద్య రంగాన్ని మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైద్య, సామాజిక సేవకు గుర్తింపు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులవ్వడం అని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుల సేవా సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ఈ పాలకమండలి సభ్యుడు పదవి చేపట్టిన తొలి వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. కరోనా సమయంలో కరోనా సమయంలో తక్కువ ఖర్చుతో ప్రజలకు సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్, సి.పి.యస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శెట్టిపల్లె రవిశంకర్, అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్, డాక్టర్ కూరపాటి శ్రీనివాసులరెడ్డి,ఆకేపాటి శివశంకర్ రెడ్డి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబుళ రెడ్డి, భజరంగదళ్ భాస్కర్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంభం వెంకటేష్, ఓబులేసు, రిజ్వాన్, ప్రైవేటు ఉపాధ్యాయులు కె.పిఓబుళ రెడ్డి, విశ్వం, ప్రొద్దుటూరు గౌడ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామయ్య గౌడ్, రామకృష్ణ గౌడ్, గౌరవాధ్యక్షులు మాచర్ల గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# నివాళులర్పించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొప్పరపు నారాయణ మామ, కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన దర్శిరోశయ్య మరణించడం జరిగింది. సమాచారాన్ని తెలుసు కున్న ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి తక్షణమే పట్టణంలో ఉన్న వారి స్వగృహానికి వెళ్లి రోశయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, గణేష్, పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# రక్తదానం ఓ ప్రాణానికి ఆషాధారం

**జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవ సమితి**




కడప, మేజర్‌న్యూస్ : రక్తదానం అనేది కేవలం వైద్య అవసరానికే కాకుండా గొప్ప మానవత్వానికి నిదర్శనం అని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్ రవి బాబు అన్నారు. కడప స్థానిక బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నందు ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించినాయన మాట్లాడుతూ కృతిమంగా తయారవ్వని వాటిలో రక్తదానం ఒకటి అని కావున మన చేతుల్లో ఉన్న మహోన్నతమైన సేవా కార్యక్రమం రక్తదానం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరో అతిథిగా విచ్చేసిన ఎపిఎస్ఎసిఏ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వి భాస్కర్ మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, గర్భధారణ, చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలు ఇలా ఎన్నో సందర్భాల్లో రక్తం దొరకడం చాలా కీలకంగా మారడంతో రక్తం కొరత పెద్ద సమస్యగా మారుతుందని కావున ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం రెండు లేదా మూడుసార్లు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ రక్తదానంపై యువతలో ఇంకా అవగాహన లేదని, దీనిపై ఒక మంచి అవగాహనని ప్రభుత్వం కలగజేసేందుకు ఉక్కు పాదం మోపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుమంత్, అరవింద్, నవీన్, రేవంత్, వసంత, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మేరా యువభారత్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంచరకాయలు వచ్చేశాయి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రుతుపవనాలు వచ్చి వర్షాలు పడడంతో ఇత ర జిల్లాల నుండి కాంచర కాయలు పులివెందులకు వచ్చేశాయి. కాంచరకాయల ధరలు కొండెక్కాయి ఇప్పుడిప్పుడే అవి మార్కెట్ లోకి రావడంతో వాటి ధరలు అమోఘంగా ఉన్నాయి. చికెన్ ధరలకు సమానంగా సరితూగుతున్నాయి. ప్రసు _తం వీటిని కిలో రూ 200చొప్పున విక్రయిస్తున్నారు. కాల్ కేజీ 60 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. కేజీ తీసుకుంటే 200 రూపాయలకు ఇస్తున్నారు. వర్షభావం వల్ల ఈ ప్రాంతంలో కాంచ రకాయలు లభించలేదు. ప్రస్తుతం వీటిని వ్యాపారస్తులు అనంతపురం జిల్లా తాడిపత్రి ,గుత్తి తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని చేసుకుని విక్రయిస్తున్నారు. రవాణా చార్జీలు విపరీతంగా పెరగడం వల్ల కాంచరకాయల ధరలు కూడా పెంచాల్సి వస్తుందని వ్యాపారులు మొహమాటం లేకుండా చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే కాయలు రావడం మొదలవుతుంది. ముఖ్యంగా వేరుశనగ పంటలో వీటి ఉత్ప త్తి కనిపిస్తుంది. తొలకరి చినుకుల అనంతరం జూన్, జులై నెలలో వీటి ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. అయితే కాలక్రమైనా వివిధ కారణాలవల్ల ఖరీఫ్ లో ప్రధానంగా సాగు చేసే వేరుశనగ పంట విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ఈ క్రమంలో కాంచరకాయల ఉత్పత్తి కూడా తగ్గిపోయింది. కాంచరకాయలు కూడా ఆరోగ్యానికి మిక్కిలి ఉపయోగపడతాయి. వీటిలో కాస్త చేదు వగరు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ వీటిని తినడానికి ఇష్టపడతారు. కాంచర కాయలను చూస్తే ప్రతి ఒక్కరికి నోరూరిస్తుంది. సీజన్ సమయంలో వీటిని కొనుగోలు చేసి బాగా ఎండ బెట్టిన తర్వాత నిల్వ ఉంచుకొని ఆ తరువాత కొన్నాళ్లకు వీటిని ఆర గించడం జరుగు తుంది. వీటి ధర ఎ క్కువగా ఉండడంతో మధ్య పేద సామాన్య తరగతి ప్రజలకు రుచింపలేదు.అయితే ఇప్పుడిప్పుడే ఇవి మార్కె ట్లోకి రావడం వల్ల వీటి ధర లు ఎక్కువగా ఉన్నాయని కొన్నాళ్లుగడిస్తే వీటి ధరలు కూడా తగ్గుతాయని ప్రజ లు ఆశిస్తున్నారు. అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల కాంచరకాయల కొరత కని పిస్తోంది. రుతుపవనాల ప్రభావం ఇతర ప్రాంతాల్లో ఉన్నా ఈ ప్రాంతంలో మా త్రం తక్కువగా ఉంది. ఈపాటికి పదును వర్షాలు వచ్చి ఉంటే కాంచరకాయలు కూడా విరివిగా లభ్యమయ్యేవి. రుతుపవనాల ప్రభావం కాంచర కాయలపై పడిందని చెప్పవచ్చు. రాగల రోజుల్లో మంచి వర్షాలు కురవాలని కాంచన కాయలు కూడా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని ఆశిద్దాం.

# పట్టణ ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండాలనే మెడికల్ క్యాంప్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అంజుమన్ అహలే ఇస్లాం అధ్యక్షుడు వి.ఎస్.ముక్తియార్ తెలిపారు. స్థానిక శ్రీనివాస నగర్ లోని నోకియా కేర్ ఆవరణంలో ఆదివారం అంజుమన్ అహలే ఇస్లాం పట్టణాధ్యక్షులు విఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో హెూలిస్టిక్ హాస్పిటల్ వారు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు నందు గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, హరీష్ బాబు, ఎల్ ఎన్ రెడ్డి, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ నాగ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్తియర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో సుమారు పది ప్రాంతాలలో ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే ఈ క్యాంపులు హాజరైన వ్యాధిగ్రస్తులకు వారికి ఈసీజీ, టు డి ఏకో, బిపి, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులు చెక్ అప్ చేసి అవసరమైన వారికి ప్రభుత్వపరంగా ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా నైనా వారికి మేలైన వైద్యం కల్పించాలని పట్టణంలో అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం భాష, అలీ అక్బర్, ఎండి అయూబ్ ఖాన్, మాబు సాహెబ్, ఖలీల్, ఎస్ఎం భాష, టి.మహబూబ్ భాష, సేమియాలు భాష, షేక్ గఫూర్, పూల మండి నూర్, టింబర్ డిపో షఫీ, షబ్బీర్, యూసుఫ్, ఫరాన్. పాల్గొన్నారు.

# రిమ్స్‌లో రోగుల సహాయకులకు అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని శంకరాపురంకు చెందిన కడిమెల్ల విశ్వనాధ రాజు సతీమణి శైలజ ల కుమార్తె, కుమారుడు లవికేశ్వర్మ, లసికా వర్మ జన్మదిన సందర్భంగా రిమ్స్ హాస్పిటల్ నందు హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు ఆదివారం అన్నదాన నిర్వహించారు. అలాగే ఆర్టీసీ కార్గో నందు ఉద్యోగం నిర్వహిస్తున్న బెల్లంమండి వాస్తవ్యులు కొప్పోలు వెంకట సురేంద్ర జన్మదిన సందర్భంగా ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలకు వృద్ధులు,అనాధలు, రోగుల సహాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గుండ్లకొండ విజయలక్ష్మి, ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, వెంకట సురేష్ బాబు, రెడ్డి లక్ష్మణ్, దామోదర్, ఎలక్ట్రీషన్ మధు, గుండ్లకొండ రాఘవేంద్ర, గుండ్లకొండ శ్రీ చరణ్, టైలర్ రవి, కరిమున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

# విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని దాసరి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ముగిసి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా, మండల వైస్ ఎంపీపీ రాజశేఖర్, పీరయ్య, వారి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధతోపాటు మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, మండల కన్వీనర్ సీఎం భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, పార్టీ సీనియర్ నాయకులు మాబు, కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావం యువత ఉపాధే లక్ష్యం

**ప్రొప్రైటర్స్ సుబ్బమ్మ, నారాయణ**



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** సేవా భావం యువత ఉపాధే లక్ష్యమని ప్రొప్రై టర్స్ సుబ్బమ్మ, నారాయణ, నరేంద్ర కుమార్‌లు అన్నారు ఆదివారం కడపలోని మద్రాసు రోడ్డు క్రిష్ణా సర్కిల్ వద్ద " సర్వమంగళం " స్వీట్ సెంటర్‌ను వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సర్వమంగళం షాప్‌లో సరసమైన ధరలకు అన్ని రకాల స్వీట్స్ లభిస్తాయని చెప్పారు. రుచికి, శుచికి, శుభ్రతకు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా మా వద్ద మంచి రుచి కరమైన సువాసన గల బెంగాల్ స్వీట్స్ లభిస్తాయని అన్నారు. అంతే కాకుండా సుగర్ లెస్ స్వీట్లు అమ్మడం మా ప్రత్యేకత అని చెప్పారు. కస్టమర్లు ఓ సారి మా షాపును సందర్శించి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. శుభకార్యాలు, పెళ్ళిళ్ళు, పంక్షన్ లకు డెలివరీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు ప్రీతం రెడ్డి. కోట పాటి లక్ష్మయ్య, మామిళ్ళ బాబు, నంది మండలం సుశీల్ కుమార్, పాలగిరి శివ బంధు మిత్రులు నరసింహులు, సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాఫిట్ షూ కంపెనీ సామాజిక సేవలు అభినందనీయం

**విద్యార్థుల ఆత్మీయ సత్కార సభలో ప్రముఖులు**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సామాజిక సేవలో విభిన్న అంశాలలో చైర్మన్ మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలోని ప్రాఫిట్ షూ కంపెనీ సేవలు అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని ప్రాఫిట్ షూ కంపెనీ బ్రాంచ్ యందు 2024-25 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతిలో జిల్లాస్థాయి మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సత్కార సభ నిర్వ హించారు. పులివెందుల మండల విద్యాశాఖ అధికారి రామానాయుడు, లింగాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, టీచర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సి.కే వెంకట్ నాథ్ రెడ్డి మరియు ఇతర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నటువంటి ఈ సత్కార సభలో ప్రాఫిట్ షూ కంపెనీ సామాజిక సేవలను కొనియాడుతూ కంపెనీ అందించినటువంటి ప్రోత్సాహకాలను, గిప్టు ఓచర్లను మరియు సర్టిఫికెట్లను ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలను మరియు పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా కంపెనీ చేపడుతున్నటువంటి సేవలను ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగిరెడ్డి రామకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రాఫిట్ కంపెనీ ఏఎం రామకృష్ణ బ్రాంచ్ మేనేజర్ రామ్మోహన తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం

**కడప, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారంగా సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హెూం నందు మరియు బృంద ఓల్డ్ ఏజ్ హెూమ్ నందు "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి చట్టపరమైన సహాయం, చట్టపరమైన అవసరాలు, నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్) స్కీం 2016, ఉచిత న్యాయ సహాయము, తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పిం చవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులని పేర్కొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా హెూమాలు, పూజది కార్యక్రమాలు..!

## బద్వేలు పట్టడానికి తలమానికంగా అయ్యప్ప స్వామి దేవస్థానం
## తిరుచానూరు శ్రీబాలాజీ స్వామి





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా హెూమా లు, పూజది కార్యక్రమాలుతిరుచానూరు శ్రీబాలాజీ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బద్వే లు పట్టడానికి తలమానికంగా అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవుతుందని ఆయన అన్నారు.బద్వేల్ పట్టణంలో నెల్లూరు రోడ్ యందు దాతల సహకా రంతో అత్యంత వైభవముగా నూతనముగా నిర్మిం చిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానము నందు ఆది వారం రోజున ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హెూ మాధి కార్యక్రమాలు నిర్వహించేందుకు తిరుచానూరు ఆలయ ప్రధాన పూజారులలో ఒకరైనటువంటి బాలాజీ స్వామి వారి ఆధ్వర్యంలో ఘ నంగా హెూమాలు, పూజలు నిర్వహించారు. హెూమాధి కార్యక్ర మాల అనంతరం బాలాజీ స్వామి మాట్లాడుతూ మణికంఠ స్వరూప మైన అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని బద్వేలు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్మాణం చేపట్టారని నీ దేవస్థానం సందర్శించినప్పుడు శబరిమలలో ఉన్న మణికంఠుని దర్శించుకునే విధంగా నిర్మాణం చేప ట్టారన్నారు, ఆలయం కొంతమేరకు నిర్మాణం చేయవలసినదని పూజాది హెూమంకార్యక్రమాల అనంతరం దోషాలు ఉన్న తొలగి పోతాయని వేగవంతముగా నిర్మాణం జరిగి జిల్లాకే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు.బద్వేల్ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పూజలలో భాగంగా నేడు వాస్తు హెూ మం, సర్వతోభద్ర యాగం, శాంతి పూజా జరిపి స్వామి వారికి ఘనం గా నివేదన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పైడి కాల్వ శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరి నారాయణ స్వా మి, కడప జిల్లా ఆర్య వైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, న్యాయ వాది పివిఎన్ ప్రసాద్, యోగి వేమన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సం ఘం సెక్రటరీ కొలిశెట్టి నాగరాజు, అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్య క్షుడు విజయ స్టోర్స్ అధినేతసముద్రాల విజయ్ కుమార్ , ఆలయ ప్ర ధాన పూజారి యల్. ఫణి కుమార్ శర్మ, పాలక వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, భక్తులు తదితరులు హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# బడి గుడి స్వచ్ఛంద కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పరిశుభ్రం





**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి మఠం గుడి ప్రాంగ ణం , అలాగే శ్రీ పోలేరమ్మ అమ్మవారి గుడి నందు, ప్రొద్దుటూరు వాస్తవ్యులు స్వచ్ఛందంగా గుడిని పరిశుభ్రం చేయ డం జరిగిందని మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. అలాగే వారిని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల మఠం వారి తరపునుండి ప్రత్యేక దర్శన%శీ%, ఏర్పాటు చేసి అనంతరం వారిని ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం వారు కూడా మఠం మేనేజర్ ఈశ్వర చారిని, సీనియర్ సిబ్బంది ఆదోని నారాయణను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సిబ్బంది సుబ్బరా యుడు తదితరులు ఉన్నారు.

# శిల్పారామంలో సాంస్కృతిక సందడి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప శిల్పారామంలో ఆదివారం సాయంత్రం చిరు మబ్బులు దోబూచులాడు సమయంలో చిరు చినుకుల మధ్య సాంస్కృతిక కళా వేదిక మీద డ్రీం మీడియా వారి సహకారంతో కడప నగరానికి చెందిన మిను డాన్స్ అకాడమీ విద్యార్థి విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, హిందీ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించారు. వారి ఆనందంను చప్పట్లు రూపంలో తెలిపారు. గణనాయక, చూపులతో చంపకే, హిందీ పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది రామచంద్రయ్య, ప్రేక్షకులు పాల్గొన్నారు.

# తల్లి సేవను గౌరవిస్తూ - విద్యాభివృద్ధికి పునాదులు

## లక్షల మందికి తల్లికి వందనం - హర్షణీయం
## కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్..



వల్లూరు, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం తల్లి సేవను గౌరవిస్తూ విద్యాభివృద్ధికి పునాదులు వేసే గొప్ప కార్యక్రమం తల్లికి వందనమని కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగన బోయిన హరికృష్ణ యాదవ్ అన్నారు, ఆదివారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఒక్కరే కాదు ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాలని అక్షరాసత్య పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వాలని ఒక గొప్ప సంకల్పంతో లక్షలమంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో తల్లికి వందనం జమ చేయడం సంతోషదగ్గ విషయమని అన్నారు, రాష్ట్రంలో ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది తల్లుల మన్ననలు పొందింది కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు, గతంలో వైసిపి ప్రభుత్వం కుటుంబంలో ఒకరికే తల్లికి వందనం ఇవ్వడం ఒకరే చదువుకోవాలని ఉద్దేశంతోనే అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనుభవిజ్ఞత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో ఎంతమంది ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించాలని నిర్ణయించి అంద రికీ వేయడం జరిగిందన్నారు, అది చెప్పిన మాట ప్రకారం ప్రతి పథ కం అమలు చేసి తీరుతుందని తెలిపారు, రాష్ట్ర ప్రజలకు ఆకాం క్షలకు అనుగుణంగా పాలను చేయగల సామర్థ్యం దార్శనికత అనుభవజ్ఞత గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు, ఇలా ప్రతి సంక్షేమం అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభు త్వంలో అందుతుందని తెలిపారు, కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా న ర సి ం వ శె రె డ్డి , కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు పనిచేస్తున్నారని తెలిపారు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉంటున్న ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని టిడిపిలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు..

# నేడు బ్రహ్మంగారి మఠానికి ఎమ్మెల్యే ,కలెక్టర్ రాక

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లేపల్లి పంచాయతీలో నవోదయ స్కూల్ స్థల పరిశీలన, తోట్లపల్లె దగ్గర గురుకుల పాఠశాల పరిశీలన, బ్రహ్మంగారి మఠంలోని స్మశాన స్థలమును మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ , జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలనకు వస్తున్నట్లు బ్రహ్మంగారి మఠ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరారు.



# కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆర్టిపిపి యాష్ బూడిదకు భలే డిమాండ్

### ఆర్టీపిపిలో కింద పడినయాష్‌ను ట్యాంకర్లకు నింపుతున్న వైనం..
### క్వాలిటీ యాష్ పేరుతో ట్యాంకర్లలో నాన్ క్వాలిటీ యాష్
### పెద్ద ఎత్తున ఆదాయానికి గండి ... యాష్ క్వాలిటీ పై నియంత్రణ లోపం
### సిమెంట్ పరిశ్రమలకు కింద పడిన యాష్‌ను ట్యాంకర్లతో తరలింపు
### ట్యాంకర్లలో యాష్ నింపడానికి ప్రత్యేకమైన యంత్రం ఏర్పాటు






ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్టు లో నుండి వెలువడుతున్న యాష్ బూడిద రవాణాలో పెద్ద ఎత్తున ఆదాయానికి గండి పడుతుంది. ఆదాయం కోసం అక్కడ పని చేస్తున్న కొందరు అధికార అండతో ప్రత్యేక యంత్రం ఏర్పాటు చేసుకొని నాన్ క్వాలిటీ అనగా కింద పడిన బూడిదను ట్యాంకర్లకు నింపి సిమెంట్ పరిశ్రమలకు రవాణా చేస్తున్నారని సమాచారం. అందుకు అప్పుడు పని చేసిన అధికారులు కూడా సహాయ సహకారాలు ఉన్నాయి. ఏపీ జెన్కో ఆధ్వర్యంలో అర్టపీపీ ఏర్పడి కొన్ని ఏళ్లు కావచ్చినా.... ఇంతవరకు కింద పడిన యాషను ట్యాంకర్లకు నింపి పరిశ్రమలకు రవాణా చేసే విచిత్రమైన సాంప్రదాయానికి కొందరు వ్యక్తులు సహకారం ఉన్నట్లు తెలుస్తోంది.

కింద పడిన యాష్ బూడిదను పరిశ్రమలకు తరలింపు ఇలా..

ఆర్టీపీపీలో యూనిట్లు రన్నింగ్ లో ఉన్న సమయంలో యాష్ బూడిద వస్తూ ఉంటుంది. క్వాలిటీ బూడిదను నేరుగా ట్యాం కర్లు లోకి నింపుతారు. ఈ బూడిదను టెండర్ల ద్వారా సంబంధిత సిమెంట్ పరిశ్రమలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తూ ఉంటారు. ఇది ధర్మల్ ఏర్పడినప్పటి నుంచి అమల్లో ఉంది. కిందపడిన యాష్ బూడిదను పైపులైను ద్వారా నేరుగా యాష్ పాండుకు తరలించాల్సి ఉంది

కానీ ఇటీవల అధికారం వచ్చిన తర్వాత కొందరు వ్యక్తులు అడ్డదారులు తొక్కి కింద పడిన నాన్ క్వాలిటీ బూడిదను యాష్ పాండులోకి పైపుల ద్వారా పంపించ కుండా ట్యాంకర్లుకి నింపుతు న్నారు. ఇందుకు అప్పటి అధికారులకు సహయకారులు ఉన్నట్లు తెలుస్తోంది.

ఒక ప్రత్యేక యంత్రంను నింపుతున్నారు.తో ఒక ఇనుప తొట్టి ఏర్పాటు చేసుకొని కింద పడిన బూడిదను నేరుగా టాంకర్లకి నింపుతున్నారు. ఇలా నాన్ క్వాలిటీ కింద పడిన బూడిదను సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తూ ఆదాయము అర్జిస్తున్నారు. అయితే ఆదాయం కోసం కక్కుర్తి పడి కొందరు వ్యక్తులు అధికారులను లోబరుచుకొని వారితో లాలిచబడి కింద పడిన బూడిదను కూడా క్వాలిటీ బూడిదగా సృష్టించి సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తున్నారని సమాచారం

**ఈ విషయం జెన్కో ఉన్నతాధికారులకు తెలుసునా...?**

కింద పడిన బూడిదను ట్యాంకర్ల నింపడానికి ప్రత్యేకమైన టెండర్లను జెన్కో ఆధ్వర్యంలో ఇచ్చారా..? లేక స్థానిక ఆర్టీపిపి అధికారులే ఇచ్చారు.. అనేది సందేహంగా ఉంది. క్వాలిటీ యాష్ బూడిదను ట్యాంకర్ల ద్వారా సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తే టన్నుకింత డబ్బులు చెల్లించాల్సి ఉంది. అయితే దాని స్థానంలో కిందపడిన బూడిదను ట్యాంకర్లు నింపి తరలిస్తూ ఉన్నారు. క్వాలిటీ బూడిదను బయటకు అమ్ముకుంట ఉన్నట్లు విశ్వసనీయ సమాచారము. దీనివల్ల సంబంధ కాంట్రాక్టర్ లబ్ధి చేకూరుతుంది.

**కింద పడిన యాష్ బూడిదలో కార్బన్ శాతం ఎక్కువ..**

ఆర్టీపిపిలోని సైలో నుంచి కింద పడుతున్న ఫ్లై యాష్ బూడిద దుమ్ములో కార్బన్ శాతం అధికంగా ఉంటుంది యాస్ శాతం తక్కువగా ఉంటుంది. ఇలా కింద పడిన ఫ్లైయాష్ బూడిద వల్ల నిర్మాణ పనులకు వాడుకునే సిమెంట్ లో కలిపినప్పుడు చాలా ప్రమాదకరం గా ఉంటుంది. అందువల్లనే సిమెంట్ పరిశ్రమలు క్వాలిటీ యాష్ ను కలుపుతూ సిమెంట్ తయారు చేస్తూ ఉంటారు. కింద పడిన యాష్ కలిపితే నిర్మాణ పనులు కు ఆటంకం, ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

**ఈ విషయంపై సంబంధిత అధికారులు ఏమంటున్నారంటే...**

ఈ విషయంపై సంబంధిత అధికారి అర్టీపీపీ ఏడీఈ ప్రసాద్ రెడ్డి ని సూర్య ప్రతినిధి వివరణ కోరగా కింద పడిన యాష్ ట్యాంకర్లతో నింపడం కు గత అధికారులు టెండర్లు ఇచ్చారన్నారు. కింద పడిన యాష్ వల్ల చాలా ప్రమాదం ఉంటుందన్నారు. సాధారణంగా కిందపడిన యాష్ పాండుకు తరలించాల్సి ఉందన్నారు . గత అధికారులు టెండర్లు ఏ విధంగా ఇచ్చారో తెలియదు కానీ అదే పద్ధతి కొనసాగుతుందన్నారు. ఈ విషయము ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

## కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె. అఫ్జల్ ఖాన్ రాజీనామా ఆమోదం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న టి.కె. అఫ్జల్ ఖాన్ తన రాజీనామా పిసిసి కార్యాలయానికి 27-03-2025న అందజేశారు. ఆయన రాజీనామాను ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి 12-06-2025 నుండి అమలులోకి వచ్చేలా అధికారికంగా ఆమోదించారు. ఈ విషయాన్ని వైఎస్సార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి అధికారికంగా ప్రకటించారు.

# పంచాయతీల్లో పైసలు లేవు

### గత 6 నెల్ల నుంచి సిబ్బందికి జీతాలు లేక పారిశుధ్యం అధ్వానం
### అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి - డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల్లో పైసలు లేని కారణంగా పారిశుధ్యం పడకేసిందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక ఏడాది రెండో విడత, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1121 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఐదు నెలల కిందట రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు విడుదల చేయలేదన్నారు. గ్రామ పంచాయతీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి లో ఉన్నాయన్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం పడకేసిందని, అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వేంపల్లె గ్రామ పంచాయతీలో 6 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద రైతులు వడ్డీకి తెచ్చి గోకులం, మినీ గోకులం షెడ్లు నిర్మించారని, నిధులు రాని కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నాన్నల ప్రాముఖ్యతను తెలియజేయడమే అంతర్జాతీయ పిత్రు దినోత్సవ లక్ష్యం

### వేలూరు శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్

**నాన్నంటే ఓ ధైర్యం! ... నాన్నంటే ఓ బాధ్యత!**

నాన్నంటే ఓ భద్రత! అని పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ పిత్రు దినోత్సవం సందర్భంగా పులివెందులలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాన్నల విశిష్టతను సమాజానికి,బిడ్డలకు గుర్తు చేయడమే ఈ రోజు ఉద్దేశ్యమన్నారు. అమ్మకు,బ్రహ్మకు మధ్య వారధి నాన్న. తండ్రి నిరంతరం బిడ్డల బాగోగుల గురించి, వారి బంగారు భవిష్యత్ గురించే ఆలోచిస్తుంటాడు. త్రాగుబోతు తండ్రి కూడా తన బిడ్డ త్రాగుబోతు కావద్దని అనుకుంటాడు. కానీ ప్రస్తుత సమాజం లో కొందరు నాన్నలు వృద్ధాప్యంలో బిడ్డలు పట్టించుకోని కారణంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.భూలోకంలో యమలోకం చూస్తున్నారు. అటువంటి పరిస్థితి రాకూడదన్నదే అంతర్జాతీయ పిత్రు దినోత్సవం లక్ష్యమని వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## హెడెన్ బర్గ్ యూనివర్సిటీకి ఎన్నికైన పూర్ణిమకు శుభాకాంక్షలు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఒక లక్ష్యంతో ఉన్నత చదువులు చదవటం ద్వారా లండన్ యునైటెడ్ కింగ్ డమ్ లోని హెడెన్ బర్గ్ యూనివర్సిటీకి ఎన్నికైన పూర్ణిమకు ఆదివారం తమ నివాసమందు శాంతి సేవా సొసైటీ సంస్థ ప్రతినిధి బృందం మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ మాట్లాడుతూ పూర్ణిమ సాధించిన అరుదైన ఘనత మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమని, ఆమె ఈ స్థాయికి చేరడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులను, గురువులు వారు అభినందించారు. ప్రస్తుత తర విద్యార్థులు భవిష్యత్తు స్థిరత్వంలో ఏదో ఒక లక్ష్యం కలిగి ఉండాలని ఆ లక్షణాన్ని అనుకూలంగా సూచించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ రవి పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల ఉన్నతికి దిక్సూచి

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కడప సిటీ మేజర్ న్యూస్ ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల ఉన్నతికి దిక్సూచిలా ఉపయోగపడతాయని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించే క్రమంలో వారిలో నూతనోత్సాహాన్ని పెంపొందిస్తాయని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో జరిగిన తొగటవీర క్షత్రియ కుల పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నగదు పురస్కారాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులంలో ఉన్న వెనుకబాటుతనాన్ని, పేదరికాన్ని, అసమానతలను తొలగించే విధంగా ప్రతిభా పురస్కారాలను అందజేసి ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్న తర్వాత కులానికి, సమాజానికి ఉపయోగపడినప్పుడే జీవితానికి నిజమైన సార్థకత సిద్ధిస్తుందన్నారు. మనం చేసే ప్రతి ప్రయత్నం సక్సెస్ అవుతుందో లేదో కానీ సక్సెస్ కావాలన్న తపనతోనే విద్యను అభ్యసించి దేశం గర్వించే స్థాయికిచేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించే ప్రయత్నం చేయాలన్నారు. తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహా రావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సంఘం తరపున విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తూ వారిలో దాగివున్న నిగూఢమైన శక్తిని వెలికి తీసే ప్రయత్నం చేసి అభినందిస్తున్నా మన్నారు. తమ మంచి ప్రయత్నానికి సంఘం పెద్దలు అందిస్తున్న తోడ్పాటు ఎప్పటికీ మరువలేనిది అన్నారు. ఈ సంవత్సరం 71 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు మెడల్స్ ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేసి కొత్త ఉత్సాహాన్ని నింపామన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జిల్లా సంఘం నాయకులు బండారు సూర్యనారాయణ, కుండా భాస్కర్, కడప నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కోశాధికారి టేకూరి సుదర్శన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురళీ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చౌడం సూరిబాబు, గౌరవ అధ్యక్షులు పల్లా బాలచౌడన్న, సుంకర రామ చంద్రుడు, సంగినాదం ఆంజనేయులు,గోవిందు నాగరాజు, సిఆర్ఐ సునీల్ జయంత్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ చౌడం వెంకటేష్, బొలిశెట్టి వెంకటస్వామి, దొండ్ల వెంకటరమణ ,కాల్వ వాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టవా?

### రోడ్డుపై నిలిచిన మురుగునీరు తొలగించాలి

### కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి నారాయణ రెడ్డి





చెన్నూరు మేజర్ న్యూస్: రోడ్డు పై నీరు నిలిచి ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మీకు ప్రజా సమస్యలు పట్టవా? అని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలోని బయనపల్లి గ్రామంలోని వడ్ల మెషిన్ ఎదురు వీధిలో నెలలు తరబడి మురుగు నీరు రోడ్డు పై నిలిచి కంపు కొడుతోందని నీరు నిలిచి ఉండటం వల్ల స్థానికులు అవస్థలు పడుతు న్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యం ఇలా అయితే ఎలా సాధ్యమవు తుందన్నారు. సమస్యపై ఎన్ని సార్లు అధికారులకు చెప్పిన పట్టించు కోలేదని రోజుల తరబడి రోడ్డుపై మురికి నీరు నిలిచి ఉండ డంతో దోమలకు ఆవాసంగా మారు తోందని. దీంతో ఏం రోగాలు వస్తాయోనని ప్రజలు భయందోళ నకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామం లో రోడ్డుపై నిలిచి ఉన్న మురుగు నీటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

# డీఎస్సీ పరీక్షల తేదీల్లో మార్పు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలను మార్పు చేస్తున్నట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు తెలిపారు. ఈ అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తా మని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలను మార్చిన హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచడం జరుగు తుందని తెలిపారు. అభ్యర్ధులు ఈ విషయాన్ని గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాల్సిందని మెగా డీఎస్సీ -2025 కన్వీనర్ ఎం.వి కృష్ణారెడ్డి తెలిపారు

# నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

## దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సొంత భూమి కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి సాధించుకున్న భూమిని అగ్రవర్ణ కులాల వారు బెదిరించి మా భూమిని లాక్కొని వారు సాగుచేసుకుంటు న్నారు, మా భూమి మాకు దక్కేంతవరకు కడప ఆర్డీవో నందు మా పోరాటం, ఈ నిరాహార దీక్షలు కొనసాగిస్తామని, పాత కడప దళిత రైతులు, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, మడగలం ప్రసాద్ తెలిపారు. ఆదివారం డి జి హెచ్ పి ఎస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2005లో ప్రభుత్వం నుండి ఏడు మందికి ఒకటిన్నర ఎకరా చొప్పున కడప చిన్నచౌకు పొలంలోని సర్వేనెంబర్ 919/1, సబ్ డివిజన్ 1145, 11 46 నెంబర్లలోవాటర్ లోని గండి ప్రాంతంలో భూమిని కేటాయించారని, భూమికి సంబంధించిన అన్ని పత్రాలను ప్రభుత్వం జారీ చేసిందని వారు తెలిపారు. అడవిగా ఉన్న ప్రాంతాన్ని భూమిగా మార్చుకొని అందులో పంటలు సాగు చేసుకుంటున్న తరుణంలో, దళితుల భూమి పై కన్నేసిన వెంకట సుబ్బారెడ్డి వారిని బెదిరించి ఈ భూములలోకి వారిని రానివ్వకుండా కొంతమంది రౌడీలను నియమించి వారిపై ప్రత్యక్ష దాడులు చేస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని వారు తెలిపారు. ఈ విషయమై ఎన్నో ఏళ్లుగా తాసిల్దార్, ఆర్డీవో, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న వారికీ న్యాయం జరగని కారణం చేతనే రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని వారు అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షల ప్రారంభోత్సవానికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి హాజరవుతున్నారని మా భూమి సమస్య పరిష్కరించేంతవరకు ఈ దీక్షలు కొనసాగిస్తామని వారు తెలిపారు. దళితుల భూమిని అనుభవిస్తున్న సుబ్బారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూ సమస్యను పరిష్కరించని రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# 18వ మండల సర్వసభ్య సమావేశం

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండలం సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో సభాభవనం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలో ఉన్న అన్ని శాఖల అధికారులు వారి శాఖ పరిధిలోని అభివృద్ధి పనుల నివేదికలను తయారు చేసి సమావేశంనకు రావాలని సూచించారు. మండలం పరిధిలో ప్రజా ప్రతినిధులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# యోగా దినోత్సవాన్ని... సామాజిక ఉద్యమంగా మల్చడమే లక్ష్యం

## ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

### యోగా శిక్షణ పొందిన 1891 మంది విద్యార్థులకు ధృవపత్రాలు



వేంపల్లె మేజర్ న్యూస్: యోగ దినోత్సవాన్ని ఒక వేడుకగా కాకుండా ఆరోగ్యంపై అవగాహన కలిగించే సామాజిక ఉద్యమంగా మల్చడమే లక్ష్యమని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఆదివారం జూన్ 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీయూకేటీ, ఆర్కేవ్యాలీ సంస్థ ద్వారా యోగాంధ్ర కార్యక్రమం కింద విద్యార్థులకు 5 రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమేపల్లి అశోక్, లక్ష్మీభారతి నేతృత్వంలో విడియోల ఆధారంగా కొనసాగింది. అలాగే శిక్షణ పొందిన 1891 మంది విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు. శిక్షణ పొందిన విద్యార్థులు ఆయా స్వగ్రామాల్లో, పూర్వ పాఠశాలల్లో యోగా శిక్షణ కార్యక్రమం చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షల మందికి యోగా లాభాలను చేరవేసే దిశగా ఆర్జీయూకేటీ ముందడుగు వేసింది. అలాగే ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్ మాట్లాడుతూ ఖర్చులేని ఆరోగ్యం యోగా ద్వారానే సాధ్యమన్నారు. అకాడమిక్ డీన్ రమేష్ మాట్లాడుతూ యోగ శిక్షణ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు.

# తిప్పలూరు సిఎస్ఐ చర్చి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదినారాయణ డ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చి ఆలయ ప్రతిష్ట ఆరాధన మహోత్సవంలో జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు . ఆదివారం జరిగిన సీఎస్ఐ చర్చి నూతన ఆలయ ప్రతిష్ట ఆరాధన కార్యక్రమం లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఆలయ నిర్వహణ పెద్దలు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో మండల కూటమి ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి, తిప్పలూరు గ్రామ సర్పంచ్ అంబటి పార్వతమ్మ , మాజీ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి లతో పాటు సిఎస్ఐ చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## ఉత్తమ సేవలే మానవత లక్ష్యం : ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి వేంపల్లె మండలంతో పాటు చుట్టు ఉన్న ఆయా మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా కంటి పరిక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మానవత వేంపల్లె శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉత్తమ సేవలను అందించడమే మానవత ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజం పట్ల, నిస్సహాయులు, నిరాశ్రయుల పట్ల బాధ్యత కలిగి ఉండడం మానవుని ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, ప్రాంతీయ ఛైర్మన్ చల్లా బాలాజీ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఉపాధ్యక్షుడు డా. యోగేశ్వర బాబు, కోశాధికారిణి శ్రీకళ, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకంలో కోతలు పెట్టొద్దు : డివైఎఫ్ఐ



బద్వేల్ మేజర్ న్యూస్ తల్లికి వందనం పథకంలో కోతలు పెట్టవద్దు అని నిబంధనల సడలించి తల్లుల ఖాతాలో వేయాలనిభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎటువంటి నిబంధనలు లేకుండా తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయాలని కోరుతూ పాత్రికేయుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా 'తల్లికి వందనం' నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలని, అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు, పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటికీ తల్లికి వందనం వర్తింపజేయాలని, ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ పథకాన్ని వర్తింపజేయాలని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకుమించిన షరతులు పెట్టి లబ్ధిదారులతోపాటు నగదును కూడా తగ్గించడం సరికాదు. రూ.15,000 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే. ఇంత వరకు ఫీజురీయంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం. విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్ల ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమే. గ్రామ వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ ఆదిల్ భాష, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం

కడప టౌన్ మేజర్ న్యూస్:నగరంలోని నాగరాజు పేట లో ఉన్న శ్రీ శ్రీనివాస హాస్పిటల్ లో సోమవారం ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఊపిరితిత్తుల, గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అంపాబత్తిని గౌరి తెలిపారు.ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ శిబిరము నందు డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం అని తెలిపారు.అలాగే ఊపిరితిత్తుల పటుత్వ పరీక్ష, ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా చేయబడతాయని చెప్పారు.సామాజిక సేవా దృక్పథంతో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఊపిరితిత్తుల సామర్థ్యం బాగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగు వైద్య సలహాలు, సూచనలు శిబిరం లో అందజేస్తామని తెలిపారు. ఊపిరితిత్తుల ఆరోగ్య సంబంధిత ఉమ్మడి కడప జిల్లా బాధితులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# యోగాతో - శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని వల్లూరు గ్రామ సచివాలయంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధి కూలీలు, స్థానిక ప్రజలతో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సమన్వయం చేశారు. ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం, ఎంఈఓ లిలమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి రఘురాం మాట్లాడుతూ ఈ కాలంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగాకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరం అన్నారు, రోజూ క్రమంగా యోగాసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుందన్నారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రభుత్వం యోగా విలువలను ప్రజల్లోకి చుప్పించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రతి ఒక్కరూ దీనిని తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు, ఎంఈఓ లిలమ్మ మాట్లాడుతూ చిన్నా పెద్ద తేడా లేకుండా ఒత్తిడిని తగ్గించడానికి, మనసుకు ప్రశాంతత ఇవ్వడానికి యోగా ఉపయోగకరమైన పద్ధతి అన్నారు, విద్యార్థులు చిన్న వయసులో నుంచే యోగా చేసే అలవాటు పెంచుకుంటే భవిష్యత్తులో ఆరోగ్యంగా, ధైర్యం గా ఎదగగలుగుతారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లోనూ యోగా శిక్షణ అందించేందుకు మేము చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు, అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన భారత సంప్రదాయంలో యోగకు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది అని అన్నారు, ఇప్పటితరం యువత ఎక్కువగా ఆన్‌లైన్, మొబైల్, ఆటలు వంటి వాటిలోనే కూరుకుపోతున్నారు. వారిని యోగా వంటి ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సహించాలి అన్నారు, గ్రామీణ స్థాయిలో యోగా కార్యక్రమాలు నిరంతరం నిర్వ హించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది" అన్నారు, ఈ కార్యక్రమంలో ఇవాళ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉపాధి కూలీలు పాల్గొన్నారు..

# ఆత్మీయ అభినందన సత్కారం

## ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు




వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన సందర్భంగా ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం స్థానిక ఎస్టీయూఏపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, రాష్ట్ర సీనియర్ నేత నరసింహారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శివారెడ్డి, వేంపల్లె, చక్రాయపేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వృత్తి ధర్మాన్ని సంపూర్ణ న్యాయం చేసి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గ దర్శకులుగా నిలిచారన్నారు. ప్రధానోపా ధ్యాయులుగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ గాలివీడు మండలం నూజివీడు జడ్పీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు చంద్రమోహన్ రెడ్డి చిట్వేలి మండలం నాగవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు.

# వివాహిత అనుమానాస్పద మృతి





పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం సుంకేసుల పల్లె గ్రామంలో మహాలక్ష్మి అను వివాహిత అనుమానస్పదంగా మృతి చెందింది. భర్తే ఆమె పాలిట కాలయముడు అయ్యాడని తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పోరుమామిళ్ల మండలం కల్వకట్ట గ్రామానికి చెందిన మద్దు వెంకటసుబ్బయ్య, సావిత్రి కుమార్తె మండలంలోని సుంకేసుల పల్లె గ్రామానికి చెందిన చెముదురి నరేంద్ర తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు కుమారులు. నరేంద్ర మద్యపానానికి బానిస అయినట్లు తెలిపారు. నరేంద్ర పరారైనట్లు సమాచారం. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు

# మైదుకూరు పట్టణ పరిశీలకులుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య...!



బద్వేల్ మేజర్ న్యూస్.. మైదుకూరు నియోజకవర్గం లోని మైదుకూరు పట్టణ పరిశీలకునిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ను టిడిపి పార్టీ అధిష్టానం పరిశీలకులుగా నియమించి ఆయన ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేసిన సేవలను గుర్తించి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్నతమైన పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నాపై నమ్మకంతో మైదుకూరు టౌన్ పరిశీలకుడి నియమించడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలోని ప్రతి టిడిపి కార్యకర్త సమస్యలను పూర్తి సమాచారం తెలుసుకొని అధిష్టానానికి చేరవేసి పార్టీ వారి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగుతూ మైదుకూరు నియోజకవర్గం లోని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనలతో మైదుకూరు పట్టణంలో పర్యటించి పార్టీ కార్యకర్తల సూచనలతో టిడిపి పార్టీమరింతగా పురోగతి సాధించేందుకు తను సాయి శక్తుల కష్టపడి పని చేస్తానన్నారు. రాష్ట్రంలో పేద నిర్మూలన జరగాలంటే ఒక టీడీపీ పార్టీకే సొంతమని ఆయన అన్నారు.

సూర్య
KADAPA
కడప జిల్లా
16- 06 - 2025 సోమవారం

# కూటమి ప్రభుత్వంలో భావ ప్రకటన స్వేచ్ఛ లేదా

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో భావప్రకటన స్వేచ్ఛ లేదా అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నుండి గతంలో కౌన్సిలర్ గా పోటీ చేసిన వ్యక్తి ని మట్కా కేసులో అరెస్ట్ చేస్తే ఆ విషయం సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వైసీపీ నాయకులపై పోలీసులు ఏ విధంగా కేసు నమోదు చేస్తారని, అంటే కూటమి ప్రభుత్వంలో ప్రొద్దుటూరు లో నిజాన్ని నిజంగా చెప్పడం, భావ ప్రకటన హక్కు లేవా అని ప్రశ్నించారు. గతంలో తనపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసిన వ్యక్తి లేని కేసు నమోదు, వరదరాజులరెడ్డి పత్రికా సమావేశంలో తనపై పరూష పదజాలం ప్రయోగిస్తే కేసు నమోదు ఎందుకు చేయటం లేదన్నారు. గతంలో తాను అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడు తున్నానని విమర్శించిన టిడిపి నాయకులు నేడు వారు చేస్తున్నది ఏమిట ని ప్రశ్నించారు. ఇక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అవినీతి గురించి తాను చాలాసార్లు ప్రస్తావించా నని, వాటన్నిం టికీ ఆధారాలున్నయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వరద కనీసం 1 శాతం కూడా నీతి పరుడు కాదని తెలిపారు. పెద్ద శెట్టిపల్లెలో ఒక కాంట్రా క్టు వర్క్ నిమిత్తం టిడిపి నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి టెండర్ వేయకుండా లాలూచీ పడిన విషయం వాస్తవం కాదా అన్నారు. ఇటీవల హైదరా బాద్‌లో వరద మనమడు అమల్ రెడ్డి ఫోర్జరీ ద్వారా అక్రమంగా అపార్ట్మెంట్ లో విక్రయాలు జరిపిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తాను ఆస్తులు ఏమీ సంపాదించుకోలేదని, అప్పులే వున్నాయని, కానీ వరద తనయుడు కొండారెడ్డి చెల్లించ కుం డా జాప్యం చేసే వ్యక్తి ని కాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రంలావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, అనిల్, రావులకొల్లు అరుణ, నాయకులు భీముని పల్లె నాగరాజు, బలిమిడి చిన్నరాజ, గంజికుంట ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 112 సేవలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ప్రజలకు ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సూచన



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ జిల్లాలోని ప్రజలు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 112 ను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు, న్యూసెన్స్ , కుటుంబ తగాదాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్య పానం, గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల వివరాలను డయల్ 112 కు కాల్ చేసిన వెంటనే స్పందించి పట్టణ ప్రాంతాల్లో అయితే బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ వారు కేవలం 3 నుండి 4 నిమిషాల వ్యవధిలో, గ్రామీణ ప్రాంతాల్లో అయితే కేవలం 6 నుండి 10 నిమిషాలలోపు ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను తెలుసుకుని, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ 112 హెల్ప్ లైన్ నెంబర్ కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమై అందుబాటులో ఉంటుంది. క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ సిబ్బందికి క్షణాల్లో సమాచారం వెళుతుంది. జిల్లాలోని ప్రజలు గతంలో పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న డయల్ 100 నంబర్ కు బదులు హెల్ప్ లైన్ నెంబర్ 112 నంబర్‌గా ప్రభుత్వం మార్చడం జరిగిం దని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి 112 హెల్ప్ లైన్ నెంబర్ సద్వినియోగం చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్ ద్వారా పోలీసు సేవలను ఉపయోగించుకుని ఇళ్లలోని విలువైన వస్తువులకు రక్షణ కల్పించుకోవాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. ఇంటికి తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఈ ఫోన్ నెంబర్ కు 8186881100 సమాచారమిస్తే పోలీసు వారు వచ్చి మీ ఇంటిలో ఎల్.హెచ్.ఎం.ఎస్ కెమెరాలను అమర్చుతారని ఎస్.పి తెలిపారు. ప్రజలందరూ సహకరిస్తే దొంగతనాలను అరికట్టడమే కాక, దొంగల ఆటలను సులువుగా కట్టించవచ్చని ఎస్పీ సూచించారు.

# మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం





పులివెందుల మేజర్ న్యూస్ స్థానిక ఎస్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్రఎం ఈ ఏఎఫ్ అధ్యక్షులు బిక్షాలు మాదిగ మాట్లాడుతూ యస్. సి. సబ్ కేటగేరిజేషన్ అవశ్యకత గురించి వివరిస్తూ ఇందుకు ఎంతోమంది చేసిన త్యాగఫలం భవిష్యత్తు తరాలకి ఉపయోగించు కునేలా గ్రామ గ్రామాల్లో యువత కు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. తిరుపతి జిల్లా జడ్జ్ టి. రామచంద్రుడు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కృషి చేసి అందించిన రిజర్వేషన్ ఫలాలు అందుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేలా ప్రోత్సహించి జాతి కి అంకితభావంతో సమాజానికి మంచి చేయాలని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులను, గెజిటెడ్ అధికారులను, సభ్యులను, విశిష్ట అతిథులను అందరిని దుష్యలువ మరియు పులమలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ఎం ఈ ఏఎఫ్ అధ్యక్షుడువ్కె. రవీంద్ర మాట్లాడుతూ సంఘం చేస్తున్న వివిధ రూపాల్లో జాతికి చేస్తున్న సేవలను కొనియాడారు మరియు సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఉద్యోగికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, శ్రీనివాస పిళ్ళై , కత్తి శ్రీనివాసులు, అడవి రాముడు , హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి , ట్రెజరర్ రాంప్రసాద్,కడప జిల్లా ఎం ఈ యాఫ్ అధ్యక్షులు పిచికే బాబు , ప్రధాన కార్యదర్శి చల్లగాల్ల రమణ, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రావు , కార్యదర్శి రామసుబ్బయ్య ,పెనుగొండ అగ్రికల్చరల్ ఏడి కృష్ణమీనన్, రవి, రవీంద్ర, గంగులయ్య, రామ్మో హన్, తిరుపాల్, శ్రీరాములు, బ్రహ్మయ్య, లెక్చరర్ నవీన్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ముమ్మెల ముని బాబు మరియు మాదిగ ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు ప్రదానం



పులివెందుల మేజర్ న్యూస్ పులి వెందుల టౌన్ మండల పరిధిలోని పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు ప్రవేట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో బ్యాగులు షూ పంపిణీ చేసినట్లు రామా నాయుడు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రాఫిట్ షూ కంపెనీ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ 2 రామానాయుడు బహుమతులను ప్రదానం చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితేనే ఏదైనా సాధించవచ్చు అన్నారు కష్టపడి చదవడం వల్ల ఉన్నతమైన శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు దాతలు ఇచ్చి దాతలు అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు చిన్నప్పటినుంచే క్రమశిక్షణతో పాటు పరిస్థితులతో చదివి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలి అన్నారు. కార్యక్రమంలో లింగాల ఎంఈఓ శ్రీనివాసులు రెడ్డి ఉపాధ్యాయులు వెంకటాద్రి నాగిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక తెలుగు కవిత్వానికి చిరునామా శ్రీశ్రీ : జింకా



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: తెలుగు సాహిత్యాన్ని శాసించిన ఆధునిక మహాకవి శ్రీశ్రీ అని ఆయన తెలుగు సాహిత్యానికి చిరునామాగా నిలిచారని ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం పేర్కొన్నారు. శ్రీ శ్రీ 42వ వర్ధంతి సభను జన విజ్ఞాన వేదిక,సాహిత్య కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జెవివి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతవరకు ఉన్న సాంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి ఆధునిక అభ్యుదయ భావాలకు పునాది వేశాడని మహాప్రస్థానం రచన ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ని కొరవడిని సృష్టించారని ఆయన పేర్కొన్నారు. తొలిత శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో విరసం వరలక్ష్మి మాట్లాడుతూ సామాన్య జనం కోసం కవిత్వాన్ని జనభాషలో రాసిన శ్రీ శ్రీ ప్రజాకవి అని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ఆరవేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం శ్రీ శ్రీ పరితపించాడని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ శ్రీ శ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్యం ఉన్నంతవరకు నిలిచి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పుత్తూరు వెంకట సుబ్రమణ్యం, పివి.రామారావు, సహదేవుడు, సారథి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

## తహశీల్దార్ శ్రీవాణి



వల్లూరు మేజర్ న్యూస్ ఈ ప్రాంతంలోని అదినిమ్మయపల్లె డ్యాం పుష్ప గిరి పుణ్యక్షేత్రం వద్ద పెన్నా నదిని సందర్శిం చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వల్లూరు తాహశీల్దార్ శ్రీవాణి సూచించారు, సెలవుల్లో ఉదయం సాయంత్రం పూట కుటుంబాలతో ఆనందంగా గడపడానికి ఈ ప్రాంతానికి వచ్చేవారు పెన్నానది పుణ్యక్షేత్రా నికి అనుకొని ఉండడంతో పర్యాటకులు భక్తులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలు జాగ్రత్తలు పాటించాలన్నారు, సరదా కోసం ఈతకు వెళ్లే పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ఇటీవల జిల్లాలో బ్రహ్మంగారిమఠంలో జరిగిన ఒక సంఘటన నేపథ్యంలో నదిపరిసరాలకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, డ్యామ్ నదిలో దిగేటప్పుడు ముందుగా అక్కడ సూచిక బోర్డులను గమనించాలన్నారు, ఈ ప్రాంతాలకు పిల్లలను తీసుకు వెళ్ళేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణలో జాగ్రత్తలు తప్పనిసరి అని తెలియజేశారు..